తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

21 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 127


పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## నేటినుంచే గ్రూప్-1 మెయిన్స్




- హెచ్ఎండీఏ పరిధిలో 27 వరకు పరీక్షలు
- ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వం
- ఉద్రిక్త పరిస్థితుల్లోనూ వాయిదా వేయకుండా ముందుకే
- పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల పటిష్ట బందోబస్తు
- మధ్యాహ్నం ఒకటిన్నర వరకే అభ్యర్థులకు అనుమతి
- ఆ తర్వాత గేట్లు మూసివేత
- హాజరుకానున్న 31,383 మంది అభ్యర్థులు

హైదరాబాద్

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారమే సోమవారం నుంచి యథాతథంగా జరగనున్నాయి. హెచ్ఎండీఏ పరిధిలో ఈనెల 27వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. అయితే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలపై చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. ఈ పరీక్షలను వాయిదా వేయాలనీ,

-మిగతా 2 లో

# దేశానికే రోల్‌మోడల్‌గా హైదరాబాద్



- ఐఎస్‌బీ విద్యార్థులు రాష్ట్రంలో పనిచేయాలి
- ధైర్యంగా తీసుకెళ్లాలి
- బ్రాండ్ అంబాసిడర్లు గా మారాలి
- అద్భుతమైన నాలెడ్జ్ ఇస్తాం
- ఐఎస్‌బీ లీడర్‌షిప్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

దేశానికి హైదరాబాద్‌ను రోల్‌మోడల్‌గా నిలపడమే లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఇతర రాష్ట్రాలు పట్టణాలతో తాను హైదరాబాద్‌ను పోల్చబోననీ, తన పోటీ న్యూయార్క్, లండన్, పారిస్, టోక్యో, సియోల్‌తోనే అని చెప్పారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) క్యాంపస్‌లో ఆదివారం జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐఎస్‌బీలో చదువు పూర్తైన విద్యార్థులు తప్పనిసరిగా తెలంగాణలో కనీసం రెండు, లేదా మూడేండ్లు

-మిగతా 2 లో



## ఉత్తర గాజాలో బాంబుల వర్షం

- హిజ్బుల్లా ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం
- ముగ్గురు కమాండర్లు సహా 76 మంది మృతి

బీరుట్ /గాజా సిటీ

ఇజ్రాయెల్ సైన్యం లెబనీస్ రాజధానిలోని ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం, భూగర్భ ఆయుధాల తయారీ కేంద్రంపైన, ఉత్తర గాజాపైన ఇజ్రాయిల్ క్రూరమైన వైమానిక దాడులు జరిపి ముగ్గురు హిజ్బుల్లా కమాండర్లతో సహా 76 మందిని పొట్టనబెట్టుకుంది. లెబనాన్‌పై జరిపిన

-మిగతా 2 లో



## అనుమతులున్న నిర్మాణాలను హైడ్రా కూల్చేయదు


- బఫర్ జోన్ లోని చట్టబద్ధ నిర్మాణాలను కూల్చం
- హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్

హైదరాబాద్

అనుమతులున్న నిర్మాణాలను 'హైడ్రా' కూల్చివేయబోదని ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. చట్టబద్ధమైన

-మిగతా 2 లో

# బోనస్ లేదు.. రైతు భరోసా రాదు



- ఇదేం పాలన..11 నెలల్లో ఒక్క మంచి పనైనా చేసిందా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డి : మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- త్వరలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఫార్మా గ్రామాలను పర్యటిస్తాం
- రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం

రంగారెడ్డి ప్రతినిధి/ తిమ్మాపూర్

గతంలో రెండు పంటలకు కాదు, మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలని చెప్పిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక ఒక్క పంటకు కూడా రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని

-మిగతా 2 లో



## పొంచి ఉన్న తుఫాను ముప్పు..

- తెలంగాణలో కొనసాగనున్న వానలు..
- ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

హైదరాబాద్

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది.పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర

-మిగతా 2 లో



## జీవో 29 ఉపసంహరించుకోవాలి..

### సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి సంజయ్ లేఖ

హైదరాబాద్

పంథాలు, పట్టింపులకు పోకుండా జీవో 29ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ సూచించారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై ఆయన సీఎం రేవంత్‌కు లేఖ కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. పరీక్షలని తెలిసి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారంటూ అర్థం చేసుకోవాలన్నారు.

-మిగతా 2 లో

# నేటినుంచే గ్రూప్-1 మెయిన్స్

(మొదటి తరువాయి)

29 జీవోను రద్దు చేయాలని అభ్యర్థులు శనివారం పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఈ సమయంలో గ్రూప్-1 పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, అధికారులు, న్యాయ నిపుణులతో అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయి. ఆదివారం ప్రభుత్వం కీలకమైన ప్రకటన చేస్తుందంటూ ప్రచారం జరిగింది. కానీ ఆదివారం రాత్రి వరకు ఎలాంటి ప్రకటన వెలువడ లేదు. ఇంకోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్టుగానీ, 29 జీవోను రద్దు చేస్తున్నట్టు లేదంటే సవరిస్తామంటూ ఎలాంటి ప్రకటనను అటు ప్రభుత్వం, ఇటు టీజీపీఎస్సీ ఇవ్వలేదు. అనేక ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా, అభ్యర్థులు ఆందోళన చేస్తున్నా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహించడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. సోమవారం నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రంలో 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఇప్పుడే జరుగుతున్నాయి. దీంతో అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్



సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు చేసింది. ఏ విధమైన పొరపాట్లకు తావు లేకుండా, అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నది. ఇంకోవైపు అభ్యర్థుల ఆందోళనల నడుమ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిఘా నీడలో ఈ పరీక్షలు జరగబోతున్నాయి. హైదరాబాద్‌లో ఎనిమిది, రంగారెడ్డిలో 11, మేడ్చల్ మల్కాజిగిరిలో 27 కలిపి మొత్తం 46 పరీక్షా కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన నిర్వహించింది. ఈ పరీక్షకు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 3.02 లక్షల మంది హాజరయ్యారు. వారిలో 31,383 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయి. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉంటుంది. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులకు అనుమతి ఉండబోదని అధికారులు స్పష్టం చేశారు. సకాలంలో చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా హైదరాబాద్

(మొదటి తరువాయి)

పనిచేయాలని కోరారు. ప్రభుత్వం వారికి కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోయినా, జీవితానికి సరిపడా సవాళ్లు, లక్ష్యసాధన అనుభవాలను అందిస్తామ న్నారు. ఒలింపిక్స్‌లో స్వర్ణపతకాలు గెలవడమే లక్ష్యంగా తాము క్రీడాకారుల్ని తీర్చిదిద్దాలని భావిస్తున్నా మన్నారు. రాష్ట్రంలోని అనేక రంగాల్లో అద్భుతమైన వ్యాపార అవకాశాలు ఉన్నాయనీ, వాటిని అంది పుచ్చుకొనేందుకు ఐఎస్‌బీ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. జీవితంలో సవాళ్లు, త్యాగాలు లేకుండా గొప్ప విజయాలు సాధించే నాయకులుగా ఎదగలేమని చెప్పారు. మంచి నాయకుడికి ధైర్యం, త్యాగం, సమయస్ఫూర్తి ఉండాలని అన్నారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు వంటి మహానేతల జీవితాలను అధ్యయనం చేస్తే వారు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం సహా అనేక త్యాగాలు చేశారనీ, అదే సమయంలో వారిలోని ధైర్యం, తెగువ కూడా మనకు కనిపిస్తాయని ఉదహరించారు.



సమస్యలపై ప్రజలతో మమేకమయ్యేందుకు నాయకుడు ఎప్పుడూ సిగ్గుపడకూడదనీ, నిత్యం వారితో సంబంధాలు పెట్టుకోవాలనీ, పేదలు, ధనికులు ,చిన్నా, పెద్దా అన్న భేదం లేకుండా సమాన గౌరవం ఇస్తూ స్నేహ భావంతో అందరిని కలుపుకుపోవాలని దిశానిర్దేశం చేశారు. ఐఎస్‌బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. తెలంగాణను లక్ష కోట్ల డాలర్ల జీడీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలనీ, దానికోసం హైదరాబాద్‌ను 60 వేల కోట్ల డాలర్ల నగరంగా మార్చాలనేదే తమ లక్ష్యమని వివరించారు. ఐఎస్‌బీ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలతో తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామనీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సౌత్ కొరియా వంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో అనేక పతకాలు సాధించిందనీ, ఇంత పెద్ద భారతదేశం ఒక్క బంగారు పతకం కూడా సాధించలేకపోయిందని అన్నారు. అందుకే తెలంగాణ నుంచే దేశానికి ఈసారి ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించాలనే కసి, పట్టుదలతో పనిచేస్తున్నామని చెప్పారు.

# బోనస్ లేదు.. రైతు భరోసా రాదు

(మొదటి తరువాయి)

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని, పథకాల కాలం పోయి ఫొటోలకు ఫోజులిచ్చే కాలం వచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల మాత్రం చావుకబురు చల్లగా చెప్పినట్టు నాట్లు వేసి, కోతలు కోసిన రైతు ఖరీఫ్‌కు పైసలు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. బోనస్ లేదు.. రైతు భరోసా రాదు.. ఇదేనా కాంగ్రెస్ పాలనని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అలరు బలరు పేరుతో దసరా సమ్మేళనాలు నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా సమ్మేళనంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ 11 నెలల్లో ఒక్క మంచి పనైనా చేసిందా అని ప్రశ్నించారు. ఫార్మాసిటీ స్థానంలో ప్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తామని చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆయన నలుగురు సోదరుల రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే ప్యూచర్ సిటీ నాటకం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ ఫార్మా ఏర్పాటుకు తాము 14వేల ఎకరాల భూమి సేకరించగా.. నేటి ముఖ్యమంత్రి ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశాడని అ న్నారు. త్వరలోనే తమ ఎమ్మెల్యేలతో కలిసి 9 గ్రామాల్లో పర్యటించి, ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బతుకమ్మ పండుగకు చీరలు లేవని, దసరా పండుగ కళ తప్పిందని, గణేష్ పండుగ పండుగలా లేదని అన్నారు. చిట్టినాయుడికి ఢిల్లీ చుట్టూ చక్కర్లు



కొట్టడానికే సరిపోయిందని తెలిపారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలి స్తామని హామీ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి.. వారికి మాత్రమే ఉద్యోగాలు తెచ్చుకు న్నారని, జీవో 29 తెచ్చి నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డితోనే కొట్లాడి తెలంగాణ సాధించు కున్నామని.. ఈ చిట్టినాయుడు ఎంత అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, గ్రంథా లయ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకట రమణా రెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కటేష్, చంద్రయ్య, అంజిరెడ్డి, కిషన్‌గౌడ్, రమేష్‌గౌడ్, మందా సురేష్, ఆకుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన రేవంత్‌రెడ్డి : మాజీ మంత్రి హరీశ్‌రావు**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ మానకొండూర్ నియోజకవర్గ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలరు బలరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావుతో కలిసి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. ఈ సమావేశం చూస్తే 2001 నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. రసమయి బాలకిషన్ ఉద్యమ సయమంలో ధూంధాం పేరిట ఎంతో జాగతం చేసిందని గుర్తుచేశారు. అలాగే మరోసారి రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మీద పోరాటానికి మరో ధూంధాం మొదలుపెట్టే రోజులు వచ్చాయని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకువచ్చి రేవంత్‌రెడ్డి హామీలు ఇప్పించిండని, కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయిందని, ఇక పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. గ్రూపు-1 యువతపై అరాచకంగా బందిపోట్లు, దొంగలను కొట్టినట్టు ఇష్టం ఉన్నట్టు కొడుతున్నారని.. ఓట్లప్పుడు రాహుల్ గాంధీ లైబ్రరీ పోయి విద్యార్థులను బతిమిలాడారని, ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల అమలుకు, పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే పైసలు లేవంటాడని, మరి మూసీకి రూ. 1.50లక్షల కోట్లు ఎక్కడినుంచి వచ్చాయని అన్నారు. ప్రజల తరుపున పోరాటం చేస్తామంటే వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, తనమీద, కేటీఆర్ మీద బుల్డోజర్లు ఎక్కిస్తా అంటున్నాడని ఆరోపించారు. పేదలకు అన్యాయం జరిగితే చావడానికైనా సిద్ధమని చెప్పారు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపడమే ప్రతిపక్షం బాధ్యతని, ఆ పనే కేసీఆర్, బీఆర్‌ఎస్ చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు, నాయకులు పాల్గొన్నారు.

# జీవో 29 ఉపసహరించుకోవాలి..

(మొదటి తరువాయి)

నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలన్నారు. జీవో 29 కారణంగా గ్రూప్-1 పరీక్షల్లో 5,003 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హులయ్యారన్నారు. 563 పోస్టులకు గుండుగుత్తగా 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వ్ పోస్టులని.. 29 జీవోతో ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్ అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరీలో చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవోతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65 శాతం మేరకు అర్హత సాధించారన్నారు. జీవో నెంబర్ 29 రాజ్యాంగ స్ఫూర్తికి రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు వ్యతిరేకమన్నారు. గ్రూప్-1 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని.. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోతున్నారన్నారు. 29 జీవోతో రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్ల వ్యవస్థనే రద్దు చేయబోతున్నారనే చర్చ మొదలైందని.. తక్షణమే 29 జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# పొంచి ఉన్న తుఫాను ముప్పు..

(మొదటి తరువాయి)

తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

# అనుమతులున్న నిర్మాణాలను హైడ్రా కూల్చేయదు

(మొదటి తరువాయి)

అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన వారెవరూ భయపడాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలను సైతం కూల్చివేస్తామంటూ ప్రచారం జరుగుతోందనీ, ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదని కొట్టి పారేశారు. అనుమతులున్న నిర్మాణాలను కూల్చేయమని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని స్పష్టతనిచ్చారు.

# ఉత్తర గాజాలో బాంబుల వర్షం

(మొదటి తరువాయి)



దాడిలో హిజ్బుల్లా సదరన్ కమాండ్‌లోని టాప్ కమాండర్ అల్హాజ్ అబ్బాస్ సలేం, కమ్యూనికేషన్స్ స్పెషలిస్ట్ రడ్జా అబ్బాస్ అవ్చే, హిజ్బుల్లా వ్యూహాత్మక ఆయుధాల అభివద్ధిని పర్యవేక్షిస్తున్న అహ్మద్ అలీ హుస్సేన్ చనిపోయినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. ఇరాన్-మద్దతుగల బందం తన నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని తనను హత్య చేసేందుకు ప్రయత్నించిందని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆరోపించిన కొద్ది సేపటికే హిజ్బుల్లా దక్షిణ బీరుట్ కోటపై భీకర దాడులు జరిగాయి. అదే సమయంలో ఉత్తర గాజాలో బీట్ లాహియాపై జరిపిన ఈ దాడుల్లో 73 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. . గాజా, లెబనాన్‌లలో మొత్తం 175" లక్ష్యాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేసింది. "నన్ను , నా భార్యను హత్య చేసేందుకు ఇరాన్ అనుబంధ సంస్థ హిజ్బుల్లా చేసిన ప్రయత్నం ఘోర తప్పిదం" అని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. ఇజ్రాయెల్ దళాలు బుధవారం గాజాలో పాలస్తీనా ఉద్యమ నాయకుడు యాహ్యా సిన్వార్‌ను హతమార్చిన తర్వాత ఈ ప్రాంతంలో హమాస్, హిజ్బుల్లా, ఇరాన్-మద్దతుగల గ్రూపులు తమ శత్రువుపై పోరాటం కొనసాగు తుందని ప్రకటించాయి. పాలస్తీనాలో హమాస్ అనేది ఎవరూ విస్మరించలేని వాస్తవం, దానిని ఎవరూ నాశనం చేయలేరు" అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘి అన్నారు. ఇజ్రాయెల్ ఉత్తర గాజాలో రెండు వారాల్లో 450 మందిని పొట్టనబెట్టుకుంది.. దీంతో గాజాలో మొత్తం మరణాల సంఖ్య 42,519కి చేరుకుంది. జబాలియాలోని సహాయక శిబిరంపై జరిగిన దాడిలో 10 మంది మరణించారు. హిజ్బుల్లా టన్నెల్ నెట్‌వర్క్‌పై ఇజ్రాయిల్ గురి కొన్ని కిలోమీటర్ల పొడవైన సొరంగాల నెట్‌వర్క్‌ను ఇజ్రాయిల్ సైన్యం గుర్తించింది. వీటిలో వందలాది మంది హిజ్బుల్లాలు తలదాచుకోవచ్చు.. ఇక్కడ అవసరమైన ఆహార పదార్థాలను నిల్వ చేస్తారు. నీరు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తారు. ఆయుధాలను పంపిణీ చేసే సదుపాయం కూడా ఉంది. సొరంగాలను ధ్వంసం చేసేందుకు లేదా వాటిని సిమెంటుతో కప్పేందుకు ప్రయత్నిస్తున్నారని ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ అధికారి ఒకరు తెలిపారు. 2006లో ఇజ్రాయెల్‌తో జరిగిన యుద్ధంలో హిజ్బుల్లా తొలిసారిగా సొరంగాలను ఉపయోగించింది. తర్వాత ఆ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసింది. ట్రక్కులు క్షిపణులుగా వెళ్లగల భారీ సొరంగాల వీడియోలను హిజ్బుల్లా విడుదల చేసింది.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిఆర్ఎస్ అసత్య ప్రచారం నమ్మొద్దు...

-కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకులు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులను నాశనం చేశారు...

-పదేళ్ళలో బిఆర్ఎస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలలో చేసింది....

-ఓర్వలేని ప్రతిపక్ష నేతలు సిఎం రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు...

-రేవంత్ రెడ్డి పై అసత్య ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోం...

-వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు నోటిఫికేషన్ ఇవ్వకుండా,ఉద్యోగాలను ఇవ్వకుండా మోసం చేశారని,అలాంటి బిఆర్ఎస్ అబద్ధపు మాటలు నమ్మవద్దని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు. ఆదివారం వర్ధన్నపేటలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలలో అన్ని వర్గాలను కేసీఆర్ మోసం చేశారని,ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తామని అన్నారు. నిరుద్యోగులు కష్టపడి చదివితే కేసీఆర్ ప్రభుత్వంలో పేపర్ లీకులు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తులను నట్టేట ముంచి నాశనం చేశారని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలోకి మరోసారి రావాలని ఉద్దేశంతో అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి నీచమైన రాజకీయానికి పాల్పడ్డాడని అన్నారు. త్వరలోనే పేపర్ లీకులు ఫోన్ ట్యాపింగ్ లో బిఆర్ఎస్ బడా నేతలు జైలుకు వెళ్లడం ఖాయం అని అన్నారు. 10 సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని లక్షల కోట్లకు పైగా దోచుకు తిన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్న రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అని హెచ్చరించారు.మీలాగా అబద్ధాలు చెప్పి అధికారంలోకి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తుందని అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన10 నెలలలో చేస్తే ఓర్వలేని ప్రతిపక్ష నేతలు సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నోట్లో మట్టి కొట్టిన రేవంత్ సర్కార్

-వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే...

-రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు..

-వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందే....

-రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం ఆగదు...

-మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు,మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్....





**తరంగాలు ప్రతినిధి /జయశంకర్ భూపాలపల్లి:** కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికలో కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు,మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్.అన్నారు.ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ప్రకటన కు నిరసనంగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపుమేరకు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మహా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఈ ప్రభుత్వం ఎగ్గొట్టేసిందని అన్నారు.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది.రేపు,మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని అన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు అని అన్నారు.వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని డిమాండ్ చేశారు.ఎకరానికి 15000 రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు,నరహరి వెంకట్ రెడ్డి,దానబోయిన రాములు, గాలి చంద్రమౌళి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేర్పాటి శ్రీనివాస్,మాజీ డైరెక్టర్ ముడుపు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, చెక్క శ్రీధర్,దేవుని కుమార్, బోయిని స్వామి, రహీం, బైరగోని లవన్న, సప్పిడి సంపత్,సాంబయ్య, జగ్గారావు, రవీందర్రావు,యూత్ నాయకులు జాన్నె కమలాకర్, దార్ల ఆనంద్,తూముల నరేందర్,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పట్ల అంకితభవంతో పనిచేసిన గొప్ప వ్యక్తి సుభాష్

-సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ సంతాప సభలో

-పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి...




**తరంగాలు ప్రతినిధి/ హన్మకొండ:** సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయకపు సుభాష్ గుండె పోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం హనుమకొండ బీమారంలో సీనియర్ పాత్రికేయులు నాయకపు సుభాష్ సంతాప సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై కి.శే. నాయకపు సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తికి న్యాయం చేస్తూ ప్రజల సమస్యల పట్ల అంకితభవంతో పనిచేసే గొప్ప వ్యక్తి సుభాష్ అని అన్నారు.20 సంవత్సరాలుగా తనతో వ్యక్తిగతంగా కూడా ఎంతో సన్నిహితంగా సుభాష్ ఉండేవారని గుర్తు చేసుకున్నారు. భీమారం అభివృద్ధి, ప్రజల సమస్యలను పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. తన గురించి కాకుండా అందరి కోసం ఆలోచించే గొప్ప వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.సుభాష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుభాష్ పెరు పై కమీటీ హాల్ నిర్మానికి ఎంపీ కడియం కావ్య ఫండ్స్ నుండి 20 లక్షల లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు,జర్నలిస్ట్ యూనియన్ నాయకులు,సీనియర్ జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి

-నెక్కొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన...





**తరంగాలు/నర్సంపేట ఆర్సి:** ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విధానాలకు నిరసనగా ఆదివారం నెక్కొండ మండలం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నెక్కొండ మండల నాయకులు మాట్లాడుతూ నెలలుగా రైతు భరోసా పై ఆశలు పెట్టుకున్న రైతాంగానికి రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి చూపిందని అన్నారు. ఆరుగాలం కష్టపడుతున్న రైతన్నకు నేటికీ రైతు భరోసా ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం అని అన్నారు.రైతు భరోసా విధి విధానాలతో రైతుబంధు పథకాన్ని శాశ్వతంగా ఎత్తగొట్టే కుట్రలు కాంగ్రెస్ సర్కార్ చేస్తుందని ఆరోపించారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు.రైతు పెట్టుబడి సాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన రైతుల నెత్తిన కాంగ్రెస్ సర్కార్ పిడుగు వేశారన్నారు.వానాకాలం పంట సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారని రేవంత్ సర్కారుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రైతన్నలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులను రైతు ఖాతాల్లో జమ చేయాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షులు,మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ వైస్ ఎంపీపీ,సొసైటీ చైర్మన్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాలు యువత రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవిత గౌడ్



**తరంగాలు/నల్లబెల్లి:** నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అనంతుల కవిత గౌడ్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శనిగరం మాజీ సర్పంచ్ దేగల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ (రఘు ) సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కవిత గౌడ్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి చేరుతున్నట్లు కవిత తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నర్సంపేట నియోజకవర్గం అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్,నల్లబెల్లి మండలం కాంగ్రెస్ నాయకులు బత్తిని మహేష్,మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర





**తరంగాలు/ఖమ్మం బ్యూరో:** సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య కుమారుడు భార్గవ్- చిద్విత సాయిల రిసెప్షన్ ఖమ్మంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ రిసెప్షన్ కి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుటుంబసభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ,పెద్దన్న వద్దిరాజు కిషన్,కుమారుడు నాగరాజులతో కలిసి నూతన వధూవరులు భార్గవ్-చిద్విత సాయిలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ వద్దిరాజు తో పాటు నూతన దంపతులకు ఆశీస్సులు అందజేసిన వారిలో మాజీ ఎంపీ నామ నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు ఉన్నారు.

# దూసుకుపోతున్న శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ వ్యాపారం

-డైరెక్టర్ మల్లిఖార్జున్




**తరంగాలు ప్రతినిధి /ఖమ్మం:** సర్వ మానవాళికి అత్యంత అవసరమైనది భువ్యాపారమని అందులో భాగంగానే శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ ఆండ్ కాన్స్ట్రక్షన్స్ శరవేగంగా దూసుకుపోతుందని శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ సంస్థ చైర్మన్ వత్సవాయి రవి అన్నారు.ఆదివారం స్థానిక కార్యాలయంలో మార్కెటింగ్ డైనమిక్ డైరెక్టర్లు మల్లీ ఖార్జున్, శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగిన వ్యాపార అవగాహన సమావేశంలో రవి మాట్లాడుతూ.. చక్కని అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఖమ్మం,భద్రాది కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి 200 మంది ఏజెట్లు పాల్గొన్నారు.

# మృతురాలు సుదగాని రామక్క కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం

-కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం రహీంఖాన్ పేట గ్రామములో సుదాగాని రామక్క అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5వేలు ఆర్థికసహయం అందజేశారు.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు అంజయ్య, మల్లెల పర్వతాలు,కర్రే పరశు రాములు, కొత్త నర్సిరెడ్డి, పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# నమ్మి వెంట నడిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై విషం చిమ్మడం సరికాదు

-షాడో ఎమ్మెల్యేగా ప్రవర్తిస్తున్న పీఏ అనిల్

-సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వకపోవడం భాదాకారం...

-త్వరలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకుల ఇబ్బందులను తెలియజేస్తాం...

-టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విషం చిమ్ముతున్నారని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ ఆరోపించారు. కనీసం తనను నమ్ముకుని వెంట నడిచిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అనుచరులను పట్టించుకోవడం లేదని, ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి సమస్యలు చెప్పుకుంటే సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు మీరు అని ఎమ్మెల్యే ప్రశ్నించడం ఎంతవరకు సబబు ఎమ్మెల్యే జవాబు చెప్పాలన్నారు.కష్టాల్లో ఉన్న కార్యకర్తలు ఫోన్ చేస్తే కనీసం ఫోన్ లో కూడా అందుబాటులో ఉండకపోవడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పీఏ అనిల్ షాడో ఎమ్మెల్యే లాగా ప్రవర్తిస్తు సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను, అనుచరులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.పార్టీ కార్యక్రమాలకు, ఇందిరమ్మ కమిటీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మనోధైర్యం దెబ్బతీసే విధంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై త్వరలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అవిశ్రాంతంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకుల ఇబ్బందులను తెలియజేస్తానని వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** 2014,2018, 2024లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గెలుపు సాధనకై పాటలు పాడుతూ గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర వహించి నిత్యం మాధవరెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి సలహాల మేరకు నిత్యం పాటలు పాడిన కళాకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కళాకారులు అన్నారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారుల జాబు విషయంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పాటలు పాడిన వారికే కళాకారులకు జాబు ఇవ్వడం జరిగింది. మేము మాధవరెడ్డి గెలుపు సాధనకై పాటలు పాడుతున్న క్రమంలో టిఆర్ఎస్ కళాకారులు మీరు కాంగ్రెస్ ప్రభుత్వం లో పాడుతున్నారు కదా మీకు జాబు రానివ్వమని,టిఆర్ఎస్ కళాకారులు బెదిరించడం జరిగిందని,అయినా బెదరకుండా మాధవరెడ్డి గెలుపు సాధనకై పాటలు పాడడం జరిగింది.కావున కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పాటుబడిన కళాకారులకు ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి జార?ండ్ ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి 25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు,బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం,సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు,జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్,వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రజిరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి,వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,మండల అధ్యక్షులు ఎండీ అన్వర్,పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్, వేలేరు మండల అధ్యక్షులు శ్రీపతి సారంగపాణి, నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, మాశెట్టి లక్ష్మణ్, తోటకూరి



శ్రీధర్,బుర్ర వెంకటరమణ, చిదురాల కేదారి, దాసరి బిక్షపతి, బక్కతట్ల రాజు, మామిండ్ల చెన్నయ్య,పసునూరి రాజశేఖర్, గోధుమల మధుసూదన్,దుబ్బ సాగర్,గడ్డం సంతోష్,రామగిరి యాకంబ్రం,అంబటి ఎల్లస్వామి, గడ్డల బాలరాజు, బచ్చల సాయన్న,బొజ్జ ప్రభాకర్,వన్నాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధుకు రామ్ రామ్ చెప్పిన రేవంత్ సర్కార్

-దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్

-రాష్ట్ర రాజకీయంలోనే రైతులని ఈ విధంగా ఎవరు చేయలేని మోసం చేసిన రేవంత్ సర్కార్





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** రైతు బంధు నిలిపి వేతకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు సూచనల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ బిసి సంఘం మండల అధ్యక్షుడు కొడె మహేందర్, యాదగిరిగుట్ట మున్సిపల్ వైస్ చైర్మన్ కాటమరాజు, యాదగిరిగుట్ట బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, యాదగిరిగుట్ట మున్సిపల్ మూడో వార్డు సభ్యుడు బూడిద సురేందర్,పదో వార్డ్ మున్సిపల్ సభ్యుడు ఆవుల సాయి తదితర టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బండ సోమయ్యకి ఎస్సైగా ప్రమోషన్

-సోమయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన కురుమ సంఘం నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పోలీసు స్టేషన్ లో గతంలో హెడ్ కానిస్టేబుల్గా బాధ్యతలు నిర్వహించారు.వారికి నేడు ఎస్సైగా ప్రమోషన్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కురుమ సంఘం వారు మర్యాద పూర్వకంగా కలిసి శాల్వతో సత్కరించటం జరిగింది. అనంతరం సోమయ్య మాట్లాడుతూ కురుమ కుల సోదరులందరూ కూడా శుభాకాంక్షలు తెలియ జేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరందరూ కూడా మీ పిల్లలని ఉన్నత స్థానాలలో ఉండే విధంగా చదివించాలి అని కులవృత్తి అని వ్యవసాయ పని అని విద్యకు దూరం చేయొద్దని పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు చగురి పెద్దపురం,దయ్యాల సతీష్, బింగి యోగేష్, దయ్యాల కుమారస్వామి, గొరిగే నరసింహా, చిన్నం బీరప్ప, నరిగా రమేష్, కలి రాజు, కలి కృష్ణ, ఉపేందర్, మజ్జిగ బలరాం, కడకంచి కిరణ్, కృష్ణ, శ్రీశైలం, మల్లేష్, క్రాంతి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజున కోరుకుప్పల సత్తయ్య మృతి చెందాడు.ఆదివారం పిఎసిఎస్ బ్యాంక్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాష బోయిన పాపయ్య, భాషబోయిన సత్యనారాయణ,ఘనగానీ శ్రీనివాస్,ఎండి మౌలానా, భాషబోయిన వెంకటయ్య , భాష బోయిన లింగం, నర్రాముల గణేష్,టిఆర్ఎస్ నాయకులు భాషబోయిన ఉప్పలయ్య, ఎరుకల స్వామి, భాష బోయిన నరేష్,బ్యాంక్ డైరెక్టర్ పుట్ట నిర్మల నర్సిరెడ్డి, బ్యాంక్ సీఈవో యాస కిరణ్ రెడ్డి,అచ్చంతుల భిక్షం , గుండు సత్తయ్య,ఎరుకల సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.వి సామిల్ అండ్ టిప్పర్ డిపో ప్రారంభం

-ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలం బోల్లికొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసోజు భీష్మచా కి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ప్రారంభించి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ రాచకొండ రఘు,బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్,చందూలాల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష-రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు,చల్ల శ్రీపాల్ రెడ్డి, ఈదునూరి సాయికృష్ణ,చల్లా పాపి రెడ్డి,ఈదునూరి ప్రభాకర్, రావుల మహిపాల్ రెడ్డి,మెట్టు నరసింహా రెడ్డి, ప్రభాకర్ రావు,మూసిన శ్రీనివాస్,షబ్బీర్, అన్వర్,శ్రీకాంత్,అశోక్,అఫ్జల్,

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ నిరసన



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఇచ్చిన ప్రకటన కు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కేసముద్రం పట్టణ అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. వానాకాలం పంట సీజన్ కు రైతులకు రైతుబంధు వస్తుందన్న ఆశ ఆడియశలు అయ్యాయన్నారు. రైతుబంధు ను ఈ ప్రభుత్వం పూర్తిగా ఎగ్గొట్టేసింది అని అన్నారు. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టికొట్టింది ఈ ప్రభుత్వం అని అన్నారు.ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులెత్తెస్తున్నట్టు ప్రకటించారు.ప్రభుత్వం చేతగాని తనంతో రైతన్నలనుమోసం చేస్తామంటే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదని ప్రతిపక్ష పార్టీ గా ప్రశ్నిస్తుందని అన్నారు. ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వెయ్యాలని ఇచ్చేవరకు రైతుల పక్షాన ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ నిరసన కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ నజీర్ అహ్మద్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ చైర్మన్ నీలం సుభాషిని దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గణపురం సరిత రమేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న,కొమ్ము రాహుల్, మాజీ మండల అధ్యక్షులు మోడం రవీందర్ గౌడ్,జాటోత్ హరీష్ నాయక్, టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, గంధం సిరి సోమయ్య,సూరయ్య శతకోటి నరేష్, తార సింగ్, జరుపుల రాజు, ప్రభాకర్,అన్నెపాక వెంకన్న, దండు శీను,మంద సాయిబాబా,పందుల సంజీవ, రఫీ, రాజేష్, లలిత,పవన్,శీను, మధు,బుర్ర కుమార్ స్వామి, ఏకాంతం, నరేష్, వంగాల అశోక్, పవన్,చైర్మన్ మాజీ సర్పంచులు మాజీ డైరెక్టర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో యాదగిరిపల్లిలో మిట్ట వెంకటయ్య తల్లి మిట్ట లక్ష్మి మరణించారు. వారి కుటుంబాన్ని మరియు వంగపల్లిలో ఇటీవల మరణించిన కెనుగు భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి, పూలమాలవేసి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ నివాళు లర్పించారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ని ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎంపీ బలరాం నాయక్ పరామర్శ





**తరంగాలు ప్రతినిధి/ కేసముద్రం:**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి శివారు మేఫ్యు తండాకు చెందిన లకావత్ మౌనిక (23) శనివారం మధ్యాహ్నం పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం తెలుసుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి,అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.వెంటనే సంబంధిత అధికారులతో వారు ఫోన్ ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు.అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామంలో బోనగిరి ఎల్లమ్మ మృతి చెందగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.ఇదే గ్రామానికి చెందిన కోమటిరెడ్డి ముత్తిరెడ్డి గారు ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, టిపిసిసి సభ్యులు దశ్రు నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్,చిదురాల వసంత్ రావు,వేముల శ్రీనివాస్ రెడ్డి,కేసముద్రం పట్టణ అధ్యక్షులు రావుల మురళి, కొరుకొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీనివాస్,ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకన్న,నాయకులు భూలోక్ రెడ్డి,ఉ్,అరిగే విజేందర్, పరిపూర్ణ చారి, సందీప్,మెట్టు రవీందర్ రెడ్డి,పల్స రాకేష్,బైరి రాజు,ఉపేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రిపోర్టర్ శివ కుమార్ జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న టీజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు వంగరి శివకుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం రోజున పట్టణ కేంద్రంలొ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలొ వారిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకున్నారు. వారితోపాటు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్ , ఆలేరు టీజేయూ మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి శ్రవణ్ కుమార్, జర్నలిస్టులు మొహమ్మద్ జాహంగిర్ మరియు, ఎలిగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభించిన

**-ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్...**

**-ధన్యవాదాలు తెలియజేసిన నూనె గూడెం, గంగాపురం,ఇరు గ్రామాల రైతులు**





**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు గుండాల మండలంలోని రెండు గ్రామాలకు నీటి సమస్యను తీర్చేందుకు యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మతు కార్యక్రమాలను ఆలేరు బ్లాక్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఫోన్ చేసిన వెంటనే స్పందించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ రైతులకు ధైర్యాన్నిస్తూ రైతు సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడ్పడుతుందని కరువు మండలంగా గుర్తింపు పొందిన గుండాల మండలాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో గుండాల మండలాన్ని సర్వతో ముఖాభివృద్ధి దిశగా ముందుకు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతుల సమస్య పట్ల తరుతగతిన స్పందించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్ కృషిపట్ల నూనె గూడెం మరియు గంగాపురం రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఎద్దడి కాలంలో నీటిని అందించే కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆలేరు ఎమ్మెల్యేకి పార్టీ శ్రేణులు మరియు రైతులు అభినందనలు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం కేంద్రంలోని గీతాంజలి ఆశ్రమ పాఠశాల కేసముద్రం స్టేషన్ 1998 -99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం కే సముద్రం మండల కేంద్రంలో బిసిఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా కొత్త జగన్మోహన్ రెడ్డి , నిజామాబాద్ రూరల్ సిఐ పులిగిల్ల నవీన్ అందరు కలిసి 25 సంవత్సరాల సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గరినపల్లి నరసింహస్వామి,శేఖర్, శ్రీనివాస్ రెడ్డి ,అరుణ, వెంకన్న, విద్యార్థిని విద్యార్థులు సృజన గోపాల సుమలత, జనగం జ్యోతి ,భార్గవి, రాజ్యలక్ష్మి విజయ ,కాకి మనోహర్, రవీందర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి, శాగంటి శ్రీనివాస్, బండారు గోపీనాథ్ గుండ గాని రమేష్ శీలం శ్రీనివాస్ సింగారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆత్మకూరు(ఎం) మండల నూతన కమిటీ

**-సిపిఎం మండల కార్యదర్శిగా ఎన్నికైన వేముల బిక్షం**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిపిఎం పార్టీ మండల 8వ మహాసభలో ఆత్మకూరు(ఎం) మండల నూతన కమిటీ 7 మందితో నూతన కార్యదర్శిగా రెండోసారి వేముల బిక్షం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ఆదివారం విలేకరులకు తెలిపారు. అనంతరం నూతన మండల కార్యదర్శిగా ఎన్నికైన వేముల బిక్షం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ప్రజలతో చర్చించి ఉద్యమాలు నిర్వహించడంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పునాది పెంచుకోవడానికి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన గ్రామ సభ్యులు నిర్వహించి ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వ హామీల అమలుకై ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని అన్నారు. నూతన మండల కమిటీ సభ్యులుగా రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, గుణ బోయిన స్వామి, నాయిని కృష్ణారెడ్డి, తుమ్మలగూడెం యాదయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మహిళా కో ఆర్డినేటర్ సంఘ పాక అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధన సమితి సదస్సును జయప్రదం చేయండి

**-బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ విజ్ఞప్తి.**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** ఈనెల 28న హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి శేఖర్ విజ్ఞప్తి చేశారు ఆదివారం నాడు ఆయన కేసముద్రం మండలంలోని సిపిఐ కార్యాలయం ధర్మన్న భవన్లో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులుమదతనారాయణ దాసరి లింగస్వామి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల కాలంలో బీసీలు రాజకీయ వివక్షతకు గురవుతూనే ఉన్నారని, బీసీల మధ్య ఐక్యత లేకపోవడం మే దీనికి ప్రధాన కారణం అని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు గత ప్రభుత్వం 25 శాతానికి కుదిరించిందని, కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం కుల గణన చేపడుతామని ప్రకటించడం హర్షణ యం అని కులగణన చేపట్టి సాధ్యమైనంత తొందరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని అలాగే త్వరలో చేపట్టబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో దారిద్ర రేఖకుదిగువలజీవిస్తున్న బీసీలకు ముందుగాఇండ్లు నిర్మాణంచేపట్టాలని, జాతీయస్థాయిలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి రెండు లక్షల కోట్లనిధులుఏర్పాటుచేయాలనిఈ సదస్సునిర్వహిస్తున్నారు ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావుగారుమాజీ రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తదితర నాయకులు పాల్గొంటారు.

# మహిళా డాక్టర్స్ పై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డుకట్ట వేయాలి






**-ఇండియన్ అసోసియేషన్ అఫ్ పిడియాట్రిక్స్ వార్షిక సమావేశానికి హాజరైన ఎంపీ డా. కడియం కావ్య..**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** మహిళా డాక్టర్స్ పై జరుగుతున్న లైంగిక దాడులకు అడ్డుకట్ట వేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో వరంగల్ అకాడమీ అఫ్ పిడియాట్రిక్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ అఫ్ పిడియాట్రిక్స్-తెలంగాణ పిఎటిఎస్ 10వ వార్షిక సమస్య సమావేశానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలోని చిన్న పిల్లల వైద్య నిపుణులు అందరూ ఒకే చోట కలిసే ఈ సమావేశానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. శిశువుల్లో అతి ప్రమాదకరమైన వ్యాధుల పట్ల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, పిల్లలలో పోషకార లోపాన్ని తగ్గించే విధంగా సరైన న్యూట్రిషన్ అందించాలని తెలిపారు.మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. హెల్త్ కమిటీ మెంబర్ గా పార్లమెంట్ లో మహిళా డాక్టర్స్ కు రక్షణ కలిపించే విధంగా ప్రత్యేక చట్టాలు రూపొందించే విధంగా చర్చిస్తానని వెల్లడించారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య ను శాలువాతో సత్కరించి మెమోంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అకాడమీ అఫ్ పిడియాట్రిక్స్ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన ప్రముఖ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీ వాహనం కోసం వేచివుండు షెడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**-విరాళాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**-మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలను అందజేశారు**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట కొండపైన వయోవృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లులు బ్యాటరీ వాహనం కోసం వేచి ఉండు షెడ్డును ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులను బ్యాటరీ వాహనంలో ఎక్కించుకొని కొండపైకి తీసుకొని వెళ్లారు. అనంతరం యాదగిరిగుట్ట దేవస్థానానికి దాతలు అందించే విరాళాల సేకరణ కోసం ప్రత్యేకమైన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి విరాళంగా లక్ష నూట పదహారు రూపాయలను దేవస్థానానికి అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆరూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మరణించిన సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ గొడుగు లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ గ్రామ శాఖ కార్యదర్శి మేడి దేవేందర్ మండల సమితి సభ్యులు బుర్ర మల్లేశం సిపిఐ సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య పగిడి లింగయ్య గోడేటి ఐలయ్య బొలుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సహజ యోగ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ, రామన్నపేట, తుమ్మలగూడెం,ప్రభుత్వ పాఠశాలలో ఆవరణలో రెండు రోజుల పాటు సహజ యోగ ధ్యానాన్ని నిర్వహించామని,అదే తరహాలో పరమ పూజ్య మాతాజీ నిర్మల దేవి అనుగ్రహంతో సహజ యోగ ధ్యాన కేంద్రం ఆద్వర్యంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గౌరీ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమ పూజ్య మాతాజీ నిర్మల దేవి అనుగ్రహంతో సహజ యోగ ధ్యాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు,సహజ యోగ ధ్యానంలోని మనిషి శక్తిని మేల్కొని శిరస్సు పైబాగమునకు ప్రయాణించినప్పుడు మన ఆలోచన రహిత స్థితిని పొంది మానసిక ప్రశాంతతను పొందుతామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అందరికీ సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత పొందడానికి,ఈ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్ వెంకటేష్,నవీన్,టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలుకుతాం

**-24 గంటలూ అందుబాటులోనే ఉంటాం**

**-ఖమ్మం,పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్**

**-బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చు**

**-పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత**

**-కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని..వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినపుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు,మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయాల్సిన రోడ్లు,డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్డాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి,ధరావత్ నారాయణ, బాణోతు సాయి,గుగులోత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం కొనసాగదు

**-రైతు రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెసు ప్రభుత్వ తీరుకి నిరసనగా బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో**

**-పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**తరంగాలు/ఆలేరు ఆర్సీ :** రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం కొనసాగదు అని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఎగ్గొట్టిన కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా మోసగిస్తున్నందుకు ఆదివారం రాయగిరి - మోత్కూరు ప్రధాన రహదారిపై రాస్తా రోకో,ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాస్తారోకో కార్యక్రమానికి హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం అడ్డగోలుగా హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఈ దపా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం రోజు రైతులు రోడ్డులపై ధర్నాలు చెయ్యవలసిన కర్మ వచ్చింది. రైతులకు రైతు బంధు ఇవ్వకపోతే బిఆర్ఎస్ కార్యకర్తలు మిమ్మల్ని ఊర్లల్లో తిరగనివ్వరని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ ధర్నా రాస్తారోకో కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,మాజీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాజామాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, తాజామాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు కోరే



బిక్షపతి,యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** పాల్వంచలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.పాల్వంచ నెహ్రు నగర్ నివాసి పొదిల నవీన్ కుమార్ కుమారుని వివాహ వేడుకల్లో కొత్వాల పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.రిటైర్డ్ హెడ్ మాస్టర్ సూర్యనారాయణ మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల పాల్వంచ గట్టాయిగూడెం నివాసి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఇనుపనూరి సూర్యనారాయణ అనారోగ్యంతో మరణించారు. ఆదివారం సత్యనారాయణ భౌతికకాయానికి కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,కందుకూరి రాము,కాపర్తి వెంకటాచారి,దారా చిరంజీవి,వసుమల్ల సుందర్ రావు,తులసీరాం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఆవాస్ యోజన అర్బన్ ఇండ్ల ఆడిటింగ్

**-హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం నగరంలో పేదల కోసం నిర్మించిన ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు తెలిపారు.ఆదివారం హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీ, మల్లెమడుగు లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియను కేంద్ర బృందాలతో కలిసి నిర్వహించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ క్రింద లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఇండ్లు అందించిన వారి వివరాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా,మౌళిక వసతులు కల్పన, ఇంటిలో ఉన్న లబ్ధిదారుల వివరాలు పోర్టల్ లోని వివరాలతో సరి చూస్తూ కేంద్ర బృందం ఆడిట్ నిర్వహించింది. వైయస్సార్ నగర్ లో నిర్మించిన 204 ఇండ్లు,మల్లెమడుగులో నిర్మించిన 106 ఇండ్లకు ఆడిటింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు.ఆడిటింగ్ అనంతరం కేంద్ర బృందం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు,కాలనీలో కల్పించిన సౌకర్యాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ ఆడిటింగ్ బృందాలలో ఎస్.టి.ఎం.సాయి జ్ఞానేందర్, ఎస్.ఆర్.పి. చెన్న కేశవులు,ఏ.పి.సి. అంజగౌడ్,టిడబ్ల్యుఐడి డిఇ బి.రాజు,ఆర్ అండ్ బి ఏఇఇ కె.లక్ష్మీనారాయణ,హౌజింగ్ సిఎల్టిసి సిరాజ్,సామాజిక తనిఖీ బృందం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## దళారుల పాలయ్యాక ధాన్యం కొంటారా?

# ధాన్యం కొనుగోలు వెంటనే చెపట్టాలి

**-అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రైతులు వరి ధాన్యం పండించినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక కొనుగోల్లు చేపట్టక పోవడం వల్ల దానిని దళారులు ఆసరా చేసుకుని రైతుల దగ్గర నుండి ధాన్యం దళారులు తక్కువ ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. రైతుల అవసరాలకు ధాన్యాన్ని అమ్ముకోవడం వల్ల నష్టపోతున్నారని అన్నారు. రైతుల ధాన్యాన్ని దళారుల పాలయ్యాక దాన్యం కొంటారా అని ప్రభుత్వాన్ని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం రోజున అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. దానికి అధ్యక్షతన చిరబోయిన రాజయ్య అధ్యక్షతన ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరుగగా ఈ సమావేశంలో కుమార్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు 50 శాతం పైగా వరి చెండ్లు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా అకాల వర్షాలు వస్తుండడంతో ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత పంట సందర్భంలో కూడా ధాన్యం కొనుగోలు వెను వెంటనే కోనుగోలు చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మోలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. అందుకనే ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తక్షణమే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీని పూర్తిగా విరమించుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేస్తున్న సందర్భంలో ఎక్కడ కూడా రైతులకు నష్టం జరగకుండ చూడాలని, కొనుగోలు చేసే సందర్భంలో రైతులకు వివిధ రకాల కారణాలు చూపి కోత విధించకుండ చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరను ఇస్తూ క్వింటాలుకు ధాన్యాన్ని ఏమాత్రం తరుగు తీసేయకుండా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిడి అంజయ్య సహాయ కార్యదర్శి పిన్నపు రాఘవరెడ్డి, జిల్లా నాయకులు బర్మ బాబు, కొమ్మిడి గోపాల్ రెడ్డి, వంగల నరసింహారెడ్డి , చిరబోయిన కొమురయ్య, కర్రె బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రానా ప్రతాప్ రెడ్డి సహాయం

**తరంగాలు/నల్లబెల్లి నల్లబెల్లి** మండలంలోని బుచ్చిరెడ్డి పల్లె హనుమాన్ దేవాలయ నిర్మాణానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా



ప్రతాప్ రెడ్డి తన వంతుగా సహాయం అందించారని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో గ్రామస్థుల సహకారంతో గత సంవత్సరం హనుమాన్ దేవాలయ నిర్మాణం చేపట్టాగా ఆర్థిక సమస్యతో పూర్తి దశలో నిర్మాణం జరగలేదని ఈ విషయాన్నీ గ్రామస్తులు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకపొగ ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 14,600 విలువ గల ఇటుకలు సుమారు 4000 విలువ గల సిమెంటు బస్తాలను ఆలయ నిర్మాణానికి ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారన్నారు. దీంతోపాటు ఆలయ చుట్టుపక్కల ప్రాంగణాన్ని కార్యకర్తలతో కలిసి తాను స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమాండ్ల కోటి,మండలం కార్యదర్శి బొగ్గుల రవీందర్,ఈర్ల రవి,యువమోర్చ మండల అధ్యక్షులు గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు మైభూ, గ్రామస్తులు వెంకన్న, సుమన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి కేసులో ముగ్గురి రిమాండ్

**మరో ముగ్గురి మాటేమిటి?**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఇల్లందు :** ఇల్లందులో జర్నలిస్ట్ పై దాడి జరిగిన విషయం తెలిసిందే, వారిలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. కానీ ఇంకా ముగ్గురుని అరెస్టు చేయలేదు. ఆణిముత్తుల పరిస్థితి ఏంటి,ఆ నిందితులందరినీ అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఉన్నారు జర్నలిస్టులు.ఖమ్మంలో సుదర్శన్ ను పరామర్శించిన డబ్ల్యుజేఐ బృందం ఖమ్మం ఆరుగురు వ్యక్తులు విచక్షణారహితంగా జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల ఆదాబ్ హైదరాబాద్ పత్రిక విలేఖరి సుదర్శన్ ను బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ ప్రతినిధి బృందం పరామర్శించింది.బీరుబాటిలళ్ళు, ఇనుప రాడ్లతో ఆరుగురు వ్యక్తులు జరిపిన దాడిలో ఛాతి,దవడ ఎముకలు విరిగి ఇంటెన్సివ్ కేర్ లో చికిత్స



పొందుతున్న సుదర్శన్ ను పరామర్శించిన డబ్ల్యూజేఐ నేతలు ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుదర్శన్ పై దాడి ఘటనలో పాల్గొన్న వ్యక్తులకు సంబంధించి వీడియో ఫుటేజ్ సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం అయినప్పటికీ,ఇందులో కేవలం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కుపంపి,మరో ముగ్గురి విషయంలో విచారణ పేరిట కాలయాపన చేస్తుండటం అనేక అనుమానాలకు తావునిస్తున్నదనియూనియన్ నాయకులు తాడూరు కరుణాకర్,న్యాలకొండ అనిల్ రావు అన్నారు.ఇల్లందు పోలీసులు రాజకీయ నేతలు,లేదా ఇతరత్ర ఒత్తిళ్లకు తలవొగ్గి ఈ కేసులో నిందితులను ఉపేక్షిస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.సుదర్శన్ పై గతంలో కూడా హత్యాయత్నం జరిగిందని,అదృష్టవశాత్తు ఈ రెండు ఘటనల నుండి బతికి బయటపడ్డారని,కనుక భవిష్యత్తులో ఆయన ప్రాణాలకు రక్షణ కల్పించే బాధ్యత స్థానిక పోలీస్ యంత్రాంగంపైనే ఉందన్నారు.జర్నలిస్ట్ సుదర్శన్ పై జరిగిన పాశవికదాడిని వారు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి ఘటనలకు తావు లేదన్నారు.ఒక పాత్రికేయునిపై దాడి జరపడం అంటే, అది యావత్ పాత్రికేయ లోకంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందన్నారు.జిల్లా మంత్రి, ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాల్సిన అవసరం ఉందని,ఇల్లందు ఘటనపై సమగ్ర విచారణ జరిపించి,దోషులు ఎంతటి వారైనాకఠినంగా శిక్షలు పడే ఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.ఖమ్మం ఆస్పత్రిలో జర్నలిస్టు సుదర్శన్ వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ నాయకులు ఆడెపు లక్ష్మీనారాయణ,డి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా..మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

**–అకాల మరణం చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల భీమా చెక్కు అందుచేత..**



**తరంగాలు/ పరకాల**

కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిల్ల తిరుపతి గత జూన్ నెలలో ప్రమాదవశాత్తు అకాల మరణ చెందడం జరిగింది. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరు చేయించిన రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును ఆదివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో తిరుపతి కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న కార్యకర్తలు అకాల మరణం చెందితే ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకే కేసీఆర్ ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా చేపించడం జరిగిందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**తరంగాలు/ పరకాల**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు ఆదివారం రోజున పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చల్లా పరామర్శ...





**తరంగాలు/ నడికూడ**

నడికూడ మండలం వరికోల్, చర్లపల్లి గ్రామాలలో ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.వరికోలు గ్రామంలో పిట్ట రాజయ్య, బోల్ల నరసమ్మ, అల్లె బాలరాజ్, రాసమల్ల లక్ష్మి, పరిష కొమురయ్య,చర్లపల్లి గ్రామంలో గట్టు రాజయ్య, దావు రాజమ్మ, శీలం సమ్మక్క, పంతంగి రాములు, ఏదులాపురం శేఖరయ్య మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన మైదం యాకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని చంద్రుగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమారాధన సభూతోనభవిష్యత్







**–టి జి ఇ జె ఏ సి సెక్రటేరీ జనరల్ ఏలూరి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం లో సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో శాస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్టు వివరించారు.అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో,జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.దీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు,అతిధులకు వసతి,సంస్కృతిక విభాగం ఏర్పాట్లు,అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం,నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు. ఖమ్మం లో సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం యావత్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరి పేర్కొన్నారు. అన్ని డిపాట్టుమెంట్లు ఇందులో భాగస్వామ్యం అవుతునందున కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు కుటుంబాలతో పాటుగా హాజరావుటారని ఈ కారణాంముగా కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 లో ఇలాంటి కార్యక్రమంలో విజయవంతమైందని అలాంటి కార్యక్రమం ఏడే ళ్ల తర్వాత జరుగుతోందని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని అత్యంత పట్టుదలతో ఉన్నారని ఇది జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు కొణిదెన శ్రీనివాస్,జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్,కాస్తాల సత్యనారాయణ,ఎం వేలాద్రి, మల్లెల రవీంద్ర, రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్,శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ,వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్,పి నాగేశ్వరరావు,డాక్టర్ రత్నాకర్, దేవరకొండ సైదులు,మట్టా శ్రీను,కె కృష్ణారావు, విజయ్, శ్రీనివాసరావు,ఏలూరి కొనార్ ,తాళ్లూరి శ్రీకాంత్,సగ్గుర్తి ప్రకాష్,జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర, ఆంజనేయులు, బిక్కునాయక్, వెంటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలు,విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత

**–రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి**

**–ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి**

**–అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం**

**–16వ డివిజన్ లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం 16వ డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు.ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని,రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని,ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు.గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని,రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని,కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు,డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని,పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని,వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,ఆర్డీఓ జి. గణేష్,16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు,నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రుణాలు మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే...

**–మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.**



**తరంగాలు/ పరకాల**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బడా బాబులకు, తమ నాయకుల స్వార్థం కోసం రైతుల దగ్గర నుండి భూమిని లాక్కొని వారిని కష్టాల పాలు చేసిందని విమర్శించారు. రైతుబంధు పేరిట గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను తమ నేతలకు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బడా వ్యాపారవేత్తలకు దోచిపెట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని వారి జీవితాల్లో వెలుగులు నింపింది అని తెలిపారు. రైతులను కష్టాలపాలు చేసిన బిఆర్ఎస్ నాయకుల ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. నిజమైన రైతులకు లబ్ధి చేకూరాలని ధ్యేయంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాలను ఏర్పాటు చేసిందని ,ఈ సీజన్లో రైతులకు గిట్టుబాటు ధర కోసం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని గుర్తు చేశారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు.

తరంగాలు

# కిరాయి మనుషులతో ధర్నాలు రాస్తారోకోలు చేయడం సరైంది కాదు

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి**



**తరంగాలు/ పరకాల**

పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల, నడికూడ, పట్టన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ నాయకులు ఆదివారం రోజు చేసిన న్యూసేన్స్ ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ.. కిరాయి మనుషులతో ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సరైంది కాదని ఘాటుగా సమాధానం చెప్పారు. పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షతి గల రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు లక్షల లోపు రైతు ఋణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అన్నారు.త్వరలో రైతులకు వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వబోతున్నాము. మరియు వందల ఎకరాల్లో గుట్టలు, లేఔట్ ప్లాంట్లకు రైతు భరోసా ఇవ్వకుండా పంట వేసిన నిజమైన రైతులకు మాత్రమే రైతు భరోసా రూ.7500 త్వరలో రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. దీనికోసం సర్వే జరుగుతుందని,రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈర్ష్యతో భడా భూస్వాములకు మేలు జరిగే విధంగా ఆదరాబాదరాగా రైతు భరోసా వెయ్యాలని ధర్నా చేయడం సింగుసేటు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నడికూడ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ ఒంటేరు రాంమూర్తి, కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ గొల్కోండ సదానందం, ఈర్ల చిన్ని, చాడ తిరుపతి రెడ్డి, బండి సదానందం గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, కుమారస్వామి, ఎం.డి రజాక్ బొమ్మకంటి చంద్రమౌళి, చిన్నాల గోనాద్, గుడెల్లీ సదన్ కుమార్, మంద నాగరాజు, మొగిలి, శ్రీశైలం, జాఫర్, శ్రీనివాస్, విజయ, కోమల, మోహన్, ఎండీ.అలీ, పాడి ప్రతాప్ రెడ్డి, కొత్తపెల్లీ రవి, రాఘవరెడ్డి, యం.సంపత్, శ్యామ్, రవికుమార్, చంగల్, సాదిక్, భద్రయ్య, రాజేష్, కిషోర్, గొట్టే రమేష్, నాగరాజు, అనంత్, మొలుగురి శ్రీనివాస్, సిలువేరు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కు హాజరైన కంటాత్మకూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు...



**తరంగాలు/ నడికూడ**

నడికూడ మండలంలోని కంటాత్మకూర్ గ్రామం లో ఇటీవల మరణించిన భైరపాక ఐలయ్య,గూడూరు కాంతమ్మ దశ దిన కార్యక్రమానికి మాజీ వైస్ ఎంపీపీ కొంగటి తిరుపతి, గ్రామా కమిటీ అధ్యక్షుడు భైరపాక భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కంటాత్మకూర్ రాజులు కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మాజీ వైస్ ఎంపీపీ కోగంటి తిరుపతి ఆధ్వర్యంలో ఇరు కుటుంభాలకు 25కేజీల చొప్పున బియ్యం పంపిణి చేశారు.పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాషిక మధుకర్,మాజీ సర్పంచ్ కంటాత్మకూర్ కొమురయ్య,సామాజి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తరంగాలు/ నల్లబెల్లి:**

నల్లబెల్లి మండలం లెంకా లపల్లిలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా మోటపోతుల నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు గడ్డమీద రత్నాకర్ గౌడ్,కోశాధికారిగా గడ్డమీది సాంబయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా గడ్డమీద బాబు,పొన్నం మొగిలి, ఎరుకొండ రాములు, కత్తి తిరుపతి,గన్నబోయిన రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసాపై నిరసన



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు జఫర్గడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మండల ఇన్చార్జి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎకరానికి 15000 రూపాయల రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ చేయకపోవడం వలన రైతు భరోసా ఇస్తామని మోసం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం బీసీ సెల్ కోఆర్డినేటర్ కుత్వాల కుమారస్వామి,మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నజీర్,మాజీ ఏఎంసి డైరెక్టర్ పెంతల రాజకుమార, అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్ ,యాదగిరి,ధనుంజయ్, నరేష్ గౌడ్,కర్ణాకర్,నాగేష్, రియాజ్, అనిల్, నరేష్, సీనియర్ నాయకులు, మండల నాయకులు,అన్ని గ్రామాల నాయకులు సోషల్ మీడియా కాట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**

మండలలోని ఉప్పుగల్లు గ్రామంలో మండల యువజన నాయకులు కొడారి సాంబరాజు నానమ్మ కొడారి వెంకటమ్మ దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు లెంకల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొహమ్మద్, మండల ఎస్సీ సెల్ గంగాధరి యాదగిరి,సూరారం ఎస్ఎంసి చైర్మన్ వంగ యాదగిరి, మండల నాయకులు న్యాయం జైపాల్ రెడ్డి,వడ్లకొండ మధు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితుల ఉసురు తగులుతుంది...

**-నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి**



**తరంగాలు/ నల్లబెల్లి:**

నల్లబెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా.బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో శనిగరం క్రాస్ రోడ్డు వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా మండల పార్టి అధ్యక్షుడు డా.బానోతు సారంగపాణి మాట్లాడుతూ వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని అన్నారు.వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది.లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదని అన్నారు.ఎద్దు ఏడ్చినా ఏవుసం రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదన్నారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా పచ్చి అబద్దాలు మోసాలతో రైతులను దగా చేశావని, దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావన్నారు. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తామన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని,రుణమాఫీ రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ను వదిలేది లేదని నల్లబెల్లి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్,మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్, ఉడుగుల ప్రవీణ్ గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ పాలెపు రాజేశ్వర్ రావు , పాక్స్ వైస్ చైర్మన్ తక్కళ్ళ పల్లి మోహన్ రావు , పార్టీ కార్య దర్శి కొత్త పల్లి కోటి లింగా చారి క్లస్టర్ ఇంచార్జీ లు ఇంగ్లీ శివాజీ,మామిళ్ళ మోహన్ రెడ్డి, అన్నీ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షకార్య దర్శులు,మాజి సర్పంచులు, మాజి ఎంపీటీసీ లు, సొసైటి డైరెక్టర్లు, మాజి వార్డు మెంబర్ లు,ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్ర రెడ్డి అకాల మరణం బాదాకారం...





**-కన్నీరు పెట్టుకున్న స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపూరం ఇందిరా**

**తరంగాలు ప్రతినిధి /జాఫర్గడ్:**

రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల సుభాష్ చంద్ర రెడ్డి అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపూరం ఇందిరా అన్నారు.సుభాష్ చంద్ర రెడ్డి గుండెపోటుతో మరణించగా ఆదివారం రఘునాథపలి మండలం ఇబ్రహీపురం గ్రామంలోని వారి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి సింగపూరం ఇందిరా పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.స్టేషన్ ఘనపూర్ మంచి అప్పుడు మనల్ని వదిలి వెళ్ళడం చాలా బాధాకరమని,చందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకొని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపూరం ఇందిరా కంటతడి పెట్టారు.మంచి కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి ఇలా జరగడం పట్ల జీర్ణించుకోలేక పోయారు.సుభాష్ చంద్ర రెడ్డి శాంతి కలగాలని,వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ దేవుడికి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,మండల అధ్యక్షులు,నాయకులు,పార్టీ శ్రేణులు,మహిళ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి.

-33 వేల రూపాయల నగదు,9 సెల్ ఫోన్లు స్వాదీనం

-10 మంది పేకాటరాయుళ్లపై కేసు నమోదు.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
పేకాట స్థావరంపై నర్సంపేట పోలీసులు మెరుపు దాడి చేశారు.ఈ దాడిలో 10 మంది పేకాట రాయుళ్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రమణమూర్తి తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాపురంలో గల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి తన నివాసంలో భాజపా పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కోమండ్ల గోపాల్ రెడ్డి, ముత్తోజీపేట మాజీ సర్పంచ్ గొలి శ్రీనివాస్ రెడ్డి,మాధిరెడ్డి, సాగర్ రెడ్డి,చిలువేరు శ్రీనివాస్, కొమాండ్ల కరుణాకర్ రెడ్డి, పేరాల సమ్మారావు, వేనుముద్దల దేవేందర్, నంద్యాల సురేష్ రెడ్డిలతో కలిసి పేకాట ఆడుతుండగా వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారి వద్ద నుండి 33 వేల రూపాయల నగదు తో పాటు 9 సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని 10 మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రమణామూర్తి తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రజని కాంత్



**తరంగాలు ప్రతినిధి/పర్వతగిరి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజిని డీమాండ్ చేశారు.పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు రజినికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి జార?ండ్ ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి 25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు, బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రజిరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,పర్వతగిరి మండల అధ్యక్షులు చల్లా వెంకన్న, కోశాధికారి గరుకు రాజు, సహాయ కార్యదర్శి గోల్లపెల్లి హరికృష్ణ,ఎండీ గబ్బర్ కత్తుల శ్రీనివాస్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిని విమర్శిస్తే సహించం

-టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్

**ఆమనగల్లు, తరంగాలు**
కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు ఎంగలి ప్రసాద్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నర్సింహా ముదిరాజ్, గిరిజన రాష్ట్ర నాయకుడు హన్మనాయక్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి మాటల మనిషి కాదని, చేతల మనిషి అని, తప్పు చేస్తే సహించే వ్యక్తి కాదని అన్నారు. నేటికీ గ్రామాల్లో కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయే తప్ప, పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ అభివృద్ధి చేసిందో చూపించాలని సవాల్ విసిరారు. అభివృద్ధిలో కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్న నారాయణరెడ్డి పై జైపాల్ యాదవ్ వ్యక్తిగత విమర్శలు చేయడం సరి కాదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోర్ట్ సిటీ ఏర్పాటు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) కల్వకుర్తి ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి బాటలు వేస్తుంటే, అది చూచి ఓర్వలేక జైపాల్ యాదవ్ వ్యక్తిగత విమర్శలకు పూనుకున్నారని మండిపడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంటే, అసత్య




దుశ్రప్రచారాలకు తెరతీసినట్లు ఆరోపించారు. ప్రజల తిరస్కరణతో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాయని, ఎమ్మెల్యే నారాయణరెడ్డి గెలిచిన పది నెలలలోపే నియోజకవర్గానికి సుమారు 300 కోట్ల అభివృద్ధి తెచ్చారని, త్వరలోనే 100 కోట్లకు రోడ్లకు మంజూరు తెస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల అధ్యక్షులు జగన్, కడ్తాల్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్, తలకొండ పల్లి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మనయ్య, మాజీ ఎంపీపీ దావా దనంజయ, మాజీ జడ్పీటీసీ అద్దాల రాములు, కృష్ణా నాయక్, ఖాదర్, చేగురు వెంకటేష్, డిగ్రీ కృష్ణ, అజీమ్, మైసయ్య, హీరా నాయక్, తులసి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కి వనపర్తిలో ఘన స్వాగతం



**వనపర్తి తరంగాలు**
ఎస్బిఐ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తన స్వంత గడ్డ వనపర్తికి విచ్చేసిన చల్లా శ్రీనివాసులు శెట్టిని సన్నిహితులు, బంధువులు బ్యాండ్ మేళాల మధ్య సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్బిఐ సిబ్బంది, మార్కెంట్ యార్డ్ సభ్యులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. తన పర్యటనలో భాగంగా, చల్లా శ్రీనివాసులు శెట్టి ఓల్డ్ గంజిలోని గణపతి ఆలయాన్ని దర్శించి గణపతి హెూమంలో పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ర్యాలీ



**గద్వాల తరంగాలు**
జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ పద సంచలన్ పట్టణంలో నిర్వహించిన కవాతు రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పద్‌సంచలన్ కార్య క్రమాన్ని నిర్వహించారు.



పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్ నుంచి భారీఎత్తున ప్రారంభమైన ఈ సంచలన్ యాత్ర ప్రదాన రహదారి కొత్త బస్టండ్,రాజీవ్ మార్గ్,పాత బస్టాండు,హాస్పిటల్,గాంధీ చౌక్ మీదుగా సాయి కృప హాస్పిటల్ పరిధిలో ఉన్న వాసవి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది.ఈ యాత్రలో స్వయం సేవక్ సభ్యులు ఏకరూప దుస్తువులతో చేతిలో దండ చేపట్టి నిర్వహించిన కవాతు అందరినీ ఆకట్టుకుంది. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ప్రతిఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా

**యాచారం , తరంగాలు**
ప్రతిఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా అన్నారు. నందివనపర్తి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట గణపతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నందివనపర్తి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొండూరు రామనాథం



గుప్త , కార్యదర్శి ఇదుకుల్లా విజయనాథ్ గుప్త , కోశాధికారి కటకం గోపిగుప్త , సహాయ కార్యదర్శి పోలిశెట్టి వేణుగోపాల్ గుప్త , కొండూరి లక్ష్మీనారాయణగుప్త , మరియు ప్రత్యేక సలహాదారులు ఇదుకుల్ల యాదయ్య గుప్తా, కొండూరి అంజయ్య గుప్త, యాచారం మండలం ఆర్యవైశ్య మాజీ అధ్యక్షులు కొండూరు శ్రీ కంఠం గుప్త , మంచి కంటి చంద్రశేఖర్, కొండూరి జగన్మోహన్ గుప్తా, కొండూరి నాగేందర్ గుప్తా, మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు కొండూరి కవిత, కార్యదర్శి ఐదుకుల్ల జ్యోతి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇదుకుళ్ళ విజయ్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ కాజిమ్ అలీ హాష్మీకి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ దక్షిణ భారత దేశ అధ్యక్ష బాధ్యతలు

**హైదరాబాద్, తరంగాలు**
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ దక్షిణ భారత దేశం అధ్యక్షుడిగా ఎస్ కే ఏ హెచ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత సయ్యద్ కాజిమ్ అలీ హాష్మీ నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంస్థ వైస్ చైర్పర్సన్ కెప్టెన్ రామ ఆర్య ఉత్తర్వుల ద్వారా తెలిపారు. దక్షిణ భారతదేశానికి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ మరియు తమిళనాడు)



అధ్యక్షుడిగా నియమించడం పట్ల సయ్యద్ కాజిమ్ అలీ హాష్మీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన అనుభవం మరియు నైపుణ్యంతో మానవాళి యొక్క ఉత్తమ ప్రయోజనాల కోసం నిజాయితీ మరియు గౌరవంతో ఈ బాధ్యతలను న్యాయం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అందించిన డాక్టర్ నేమ్ సింగ్ ప్రేమి చైర్మన్, వైస్ చైర్మన్ రమ ఆర్యలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# బిజినెస్

## ఎంజీ ఆస్టర్ కారు ధర కాస్ట్‌లీ.. నాలుగు నెలల్లో రెండోసారి..!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ తన కంపాక్ట్ ఎస్‌యూవీ ఎంజీ ఆస్టర్ ధర రూ.27 వేలు పెంచేసింది. ఈ ఏడాదిలోనే భారత్ మార్కెట్లో ఎంజీ మోటార్స్ తన ఎంజీ ఆస్టర్ ఫేస్ లిఫ్ట్ కారు ఆవిష్కరించింది. 49 పై చిలుకు సేఫ్టీ ఫీచర్లతోపాటు 14 లెవల్-2 అడాస్ ఫీచర్లు, పర్సనల్ ఏఐ అసిస్టెంట్‌తో వస్తోంది. ఎంజీ మోటార్స్ తన కంపాక్ట్ ఎస్‌యూవీ కారు ధర పెంచడం నాలుగు నెలల్లో రెండోసారి కావడం గమనార్హం.ఎంజీ ఆస్టర్ సావీ ప్రో 1.3 టర్బో ఏటీ (సాంగ్రియా రెడ్) వేరియంట్, సీవీటీ (ఐవోరీ), 1.5 సీవీటీ (సాంగ్రియా రెడ్) మోడల్ కార్ల ధరలు రూ.27 వేలు పెరుగుతాయి. మరోవైపు షార్ప్ ప్రో 1.5 లీటర్ల సీవీటీ (ఐవోరీ) ధర రూ.26 వేలు పెరుగుతుందని ఎంజీ మోటార్స్ తెలిపింది. ఇక సెలెక్టెడ్ 1.5 సీవీటీ (ఐవోరీ) ధర రూ.21 వేలు, షార్ప్ ప్రో 1.5 లీటర్ల మాన్యువల్ ట్రాన్స్ మిషన్ (ఐవోరీ) వేరియంట్ రూ.24 వేలు వృద్ధి చెందుతాయి ఇంకా సెలెక్ట్ 1.5 లీటర్ల మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ (ఐవోరీ), షైన్ 1.5 లీటర్ల మాన్యువల్ ట్రాన్స్ మిషన్ (ఐవోరీ) వేరియంట్ ధరలు రూ.20 వేలు పెరుగనున్నది. ఈ ఏడాది జూన్ లో ఎంజీ ఆస్టర్ కారు ధర రూ.26,800 పెంచింది. ఎంజీ ఆస్టర్ కారు ధర రూ.9.98 లక్షల నుంచి రూ.18.35 లక్షలు (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. కియా సెల్టోస్, హ్యుండాయ్ క్రెటా, మారుతి గ్రాండ్ విటారా, టయోటా హై రైడర్, హెూండా ఎలివేట్, ఫోక్స్ వ్యాగన్ టైగూన్, స్కోడా కుషాక్ వంటి కార్లకు గట్టి పోటీ ఇవ్వనున్నది ఎంజీ ఆస్టర్. న్యూ ఎంజీ ఆస్టర్ కారు ఫ్రంట్ వెంటిలేటెడ్ సీట్లు, ఆటో డిమ్మింగ్ ఐఆర్వీఎం అండ్ వైర్ లెస్ ఫోన్ చార్జర్ వంటి పలు కొత్త ఫీచర్లతో వస్తోంది. 14 లెవల్-2 సేఫ్టీ ఫీచర్లు, 49ం సేఫ్టీ ఫీచర్లతోపాటు 360-డిగ్రీ అరౌండ్ వ్యూ కెమెరా, 10.1 అంగుళాల ఇన్‌ఫోటైన్‌మెంట్ సిస్టమ్ విత్ స్మార్ట్ 2.0 యూఐ వంటి ఫీచర్లు ఉంటాయి. వాతావరణం, వార్తలు, క్యాలికులేటర్, జియో వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్ తోపాటు వాయిస్ కమాండ్స్, వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే కనెక్టివిటీకి మద్దతుగా ఇన్ ఫో టైన్ మెంట్ సిస్టమ్ పని చేస్తుంది.

## వినియోగదారులకు షాకే.. త్వరలో భారీగా పెరగనున్న సీఎన్‌జీ ధర..!




సీఎన్‌జీ వాహనదారులకు త్వరలో షాక్ తగలబోతున్నది. రాబోయే రోజుల్లో సీఎన్‌జీ ధర రూ.4 నుంచి రూ.6 వరకు పెరగనున్నది. అయితే, ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో పెరుగుతున్న సీఎన్‌జీ ధరలను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా సంబంధితర వర్గాలు పేర్కొన్నాయి. సీఎన్‌జీ సరఫరాలో ప్రభుత్వం 20శాతం కోత విధించింది. న్యాచురల్ గ్యాస్ భారత్‌లోని అరేబియా సముద్రం నుంచి బంగాళాఖాతం వరకు భూగర్భం, సముద్ర గర్భం నుంచి పైపుల ద్వారా సరఫరా అవుతున్నది. సీఎన్‌జీ ఓ రకమైన ముడిపదార్థం. ఆటోమొబైల్స్, ఇండ్లలో వంట గ్యాస్‌ని ఉపయోగించేందుకు సీఎన్‌జీగా మారుస్తారు. గెలసీ ఫీల్డ్ నుంచి ఉత్పత్తి చేసిన గ్యాస్ నగరాల్లోని రిటైల్ గ్యాస్ సరఫరాదారులకు పంపిస్తారు. ఈ గ్యాస్ సరఫరాలో ఏటా ఐదుశాతం కోత విధిస్తూ వస్తున్నారు.దేశీయ వంటగ్యాస్ సరఫరా నిలకడగా ఉన్నది. దాంతో పెరిగే అవకాశం లేదు. కానీ, సరఫరాదారులు తక్కువగా సరఫరా అవుతున్నందున సీఎన్‌జీని కొనుగోలు ఖరీదుకానున్నది. దాంతోనే రాబోయే రోజుల్లో ధరలు పెరగనున్నట్లు తెలుస్తున్నది. త్వరలోనే మహారాష్ట్ర, జార?ండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు ప్రభుత్వం జీఎన్‌జీపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు పలు నగరాల్లోనూ సీఎన్‌జీపై ఆధారపడి వాహనాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో ధరల ప్రభావం ఓటర్లపై ప్రభావం పడకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తుందని.. ఈ క్రమంలోనే సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించే ఆలోచనలు ఉన్నట్లు చర్చ జరుగుతున్నది.

## స్టైలిష్‌గా బజాజ్ పల్సర్ ఎన్125.. ఇవీ డిటెయిల్స్..!



ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ బజాజ్ ఆటో తన బజాజ్ పల్సర్ ఎన్125 మోటారు సైకిల్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. న్యూ పల్సన్ ఎన్125 మోటారు సైకిల్ అగ్రెసివ్ స్టైలింగ్‌తో వస్తోంది. ఎల్ఈడీ హెడ్ లైట్ తోపాటు ముందు ప్లాస్టింగ్ క్లాడింగ్ ఉంటుంది. బజాజ్ ఎన్150 నుంచి వీల్స్, బజాజ్ ఫ్రీడం 125 నుంచి డిస్ ప్లే ఇండికేటర్ ఉంటాయి. అంటే బజాజ్ ఎన్125 మోటారు సైకిల్ ప్రాథమికంగా ఇన్ బిల్ట్ బ్లూటూత్ కనెక్టివిటీ ఫీచర్‌తో వస్తోంది.బజాజ్ పల్సర్ ఎన్125 మోటారు సైకిల్ స్ప్లిట్ సీట్, సైడ్ ప్యానెల్, టెయిల్ సెక్షన్ మీద కొన్ని నూతన గ్రాఫిక్స్ ఉంటాయి. టీవీఎస్ రైడర్, హీరో ఎక్స్ ట్రీం 125 ఆర్ వంటి మోటారు సైకిళ్ల మాదిరిగా స్ప్లిట్ సీట్ కలిగి ఉంటుంది. దీని ధర రూ.90 వేల నుంచి రూ.1.10 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) పలుకుతుందని భావిస్తున్నారు.

## చిన్నస్వామిలో చిత్తైన టీమిండియా.. డబ్ల్యూటీసీలో ర్యాంక్ ఎంతంటే..?




సొంతగడ్డపై ఎదురులేని టీమిండియా కు దిమ్మదిరిగే షాకిచ్చింది న్యూజిలాండ్. చిన్నస్వామి స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. అనంతరం 107 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. దాంతో, బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ వైట్‌వాష్ చేసిన రోహిత్ సేనకు గర్వభంగం అయింది. అంతేకాదు సూపర్ విక్టరీ కొట్టిన న్యూజిలాండ్ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (%ఔఉ% 2024-25)లో నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. మరోవైపు ఊహించని విధంగా ఓటమి పాలైన టీమిండియా మాత్ర అగ్రస్థానం కాపాడుకుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన భారత్.. మూడోసారి కూడా రేసులో ఉంది. బంగ్లాను 2-0తో వైట్‌వాష్ చేసి ఫైనల్ అవకాశాల్ని మరింత మెరుగుపరుచుకుంది. అయితే.. న్యూజిలాండ్ ఇచ్చిన షాక్‌తో టీమిండియా ర్యాంకుకు ఎసరు వచ్చేలా ఉంది. అయితే.. బెంగళూరులో ఓడినా సరే బేఫికర్ అన్నట్టు టాప్‌లోనే ఉంది. కానీ, తర్వాతి రెండు టెస్టుల్లో రోహిత్ శర్మ బృందం భారీ తేడాతో గెలిస్తే తప్ప డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగువపడవు.

**ఆక్సిజన్‌లా కొత్త ఊపిరి**

ఇక శ్రీలంక చేతిలో 2-0తో టెస్టు సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్‌కు తొలి టెస్టు విజయం కలిసొచ్చింది. డబ్ల్యూటీసీ ర్యాంకింగ్స్‌లో దిగజారిన కివీస్‌కు ఈ గెలుపు ఆక్సిజన్‌లా కొత్త ఊపిరి పోసింది. 8 వికెట్ల తేడాతో విజయం సాధించడం ద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో న్యూజిలాండ్ రెండు స్థానాలు పైకి ఎగబాకింది. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలను దాటేసి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ నంబర్ 1లో ఉండగా.. ఆస్ట్రేలియా, శ్రీలంకలు వరుసగా 2, 3 స్థానాల్లో ఉన్నాయి.

## ఫైనల్లో దక్షిణాఫ్రికా చిత్తు.. న్యూజిలాండ్ పొట్టి ట్రోఫీ కల సాకారం



తొలి సీజన్ నుంచి ఊరిస్తున్న మహిళల టీ20 వరల్డ్ కప్‌ను న్యూజిలాండ్ కొల్లగొట్టింది. ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో కివీస్ పొట్టి కప్‌ను ఒడిసి పట్టి చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో నిరుడు రన్నరప్ దక్షిణాఫ్రికా ను చిత్తుగా ఓడించి టైటిల్ ఎగరేసుకుపోయింది. ఐసీసీ ట్రోఫీల్లో సఫారీలకు అందని ద్రాక్షలా మిగిలిన ట్రోఫీని కివీస్ గద్దలా తన్నుకుపోయింది. 159 పరుగుల భారీ ఛేధనలో అమేలియా కేర్(24/3) విజృంభణతో సఫారీ జట్టు ఒత్తిడిలో పడిపోయింది. కెప్టెన్ లారా వొల్వార్డ్(33) మినహా ఏ ఒక్కరూ స్థాయికి తగ్గట్టు ఆడలేదు. టెయిలెండర్లు పోరాడినా జట్టు తొలి టైటిల్ కలను నిజం చేయలేకపోయారు.ఐసీసీ ట్రోఫీ ఫైనల్లో దక్షిణాఫ్రికాకు మరోసారి గుండెకోత. జూన్ 30వ తేదీన భారత పురుషుల జట్టు చేతిలో ఎడెన్ మర్క్‌రమ్ సేన ఓటమిపాలై తొలి కప్‌ను చేజార్చుకుంది. ఇప్పుడు దక్షిణాఫ్రికా మహిళల జట్టు సైతం ఆఖరి మెట్టుపై తడబడి మరోసారి రన్నరప్‌గా వెనుదిరిగింది. మొదట బౌలింగ్‌ల్ విఫలమైన సఫారీ జట్టు అనంతరం బ్యాటింగ్‌లోనూ తడబడింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 159 పరుగుల ఛేదనలో కెప్టెన్ లారా వొల్వార్డ్(33), తంజిమ్ బ్రిస్ట్(17)లు ధాటిగా ఆడారు. రన్‌రేటు 7కు తగ్గకుండా ధనాధన్ ఆడారు. దాంతో, సఫారీ జట్టు 6 ఓవర్లకు వికెట్ కోల్పోకుండా 47 పరుగులు పిండుకుంది.

# స్పోర్ట్స్

## ధోనీ మాకే చెప్పలేదు.. అక్టోబర్ 31 వరకూ ఆగండి



ఇండియన్ ప్రీమియర్ లీగ్ అంటే గుర్తుకొచ్చే గొప్ప ఆటగాళ్ల జాబితాలో మహేంద్ర సింగ్ ధోనీ పేరు ముందు వరుసలో ఉంటుంది. తన ఆటతో, తన మేనియాతో ఐపీఎల్‌కు పిచ్చి క్రేజ్ తెచ్చాడు మహీ భాయ్. అంతేనా చెన్నై సూపర్ కింగ్స్ ను ఏకంగా ఐదుసార్లు చాంపియన్‌గా నిలిపిన వీరుడు అతడు. అయితే.. 18వ సీజన్‌లో ధోనీ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ ఆడినా అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగుతాడా? అందుకు బీసీసీఐ అనుమతిస్తుందా? అనే ప్రశ్నలు అభిమానుల్లో ఒకింత ఆసక్తి రేపుతున్నాయి ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీని అట్టిపెట్టుకోవడంపై ఆయన ఏం అన్నాడంటే..? తన మార్క్ కెప్టెన్సీతో చెన్నై జట్టుకు వన్నె తెచ్చిన ధోనీ 17వ సీజన్‌తో కెప్టెన్‌గా వైదొలిగాడు. వికెట్ కీపర్‌గానే కొనసాగుతూ ఫినిషర్‌గా తన ముద్ర వేశాడు. అయితే.. 18వ సీజన్‌లో ధోనీ అన్‌క్యాప్డ్‌గా ఆడుతాడు? అనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పష్టత ఇచ్చాడు.'మేము కూడా ధోనీ సీఎస్కే తరఫున ఆడాలని కోరుకుంటున్నాం. కాన, ఆ విషయంపై ధోనీ ఓ నిర్ణయానికి రావాలి. ధోనీని రిటైన్ చేసుకుంటామా? లేదా? అనే విషయాన్ని అక్టోబర్ 31వ తేదీలోపు వెల్లడిస్తాను. మహీ వచ్చే సీజన్ కచ్చితంగా ఆడుతాడని మేము ఆశిస్తున్నాం' అని విశ్వనాథన్ ఓ ప్రకటనలో తెలిపాడు. 18వ సీజన్ మెగా వేలానికి ముందు ప్రతి జట్టు ఆరుగురిని మాత్రమే అట్టిపెట్టుకోవాలని బీసీసీఐ ఇప్పటికే ఫ్రాంచైజీలకు చెప్పింది. దాంతో, పలు జట్లు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలని భావిస్తున్నాయి. సీఎస్కే కూడా ధోనీ, జడేజా, గైక్వాడ్‌లను అట్టిపెట్టుకోనుందనే వార్తలు వినిపిస్తున్నాయి




# ఓటీటీలోకి వచ్చేసిన 'ఉరుకు పటేలా'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే.?


హుషారు' సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు టాలీవుడ్ యువ కథానాయకుడు తేజాస్ కంచర్ల. ఇప్పుడు ఆయన ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'ఉరుకు పటేలా'. గెట్ ఉరికిఫైడ్ అనేది ఉప శీర్షిక. ఈ సినిమాకు వివేక్‌రెడ్డి దర్శకత్వం వహించగా.. కంచర్ల బాలభాను నిర్మించాడు. వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు 7న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతా రాణించలేదు. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది.ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణ బ్యాక్ డ్రాప్‌తో ఒక పల్లెటూరిలో తీసిన థ్రిల్లర్ కామెడీ మూవీ ఇది. ప్రేమించిన అమ్మాయి తన ప్రియుడి కుటుంబాన్ని.. అతడిని ఎందుకు చంపాలనుకుంటుంది అనేది స్టోరీ. ఈ సినిమాలో ఖుష్బూ చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి కెమెరా: సన్నీ కూరపాటి, సంగీతం: ప్రవీణ్ లక్కరాజు, నిర్మాణం: లీడ్ ఎడ్జ్ పిక్చర్స్.

# సమంతతో నటించొద్దని వారు వార్నింగ్ ఇచ్చారు..

## స్టార్ హీరో సంచలన వ్యాఖ్యలు

సమంత ఇప్పుడు ప్యాన్ ఇండియా స్టార్ హీరోయిన్. బాలీవుడ్‌లోనూ ఆమెకు మంచి డిమాండ్ ఉంది. గతంలో సామ్ నటించిన ది ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ బాలీవుడ్ జనాలను విపరీతంగా ఆకట్టుకుంది. అంతేకాదు ఈ సిరీస్ కు రికార్డు స్థాయిలో వ్యూస్ వచ్చాయి. దీనిని కొనసాగిస్తూ ఇప్పుడు మరో వెబ్ సిరీస్ తో బాలీవుడ్ ఆడియెన్స్ ను పలకరించనుంది సమంత. వరుణ్ ధావన్ తో కలిసి ఆమె నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ స్పై థ్రిల్లర్ సిరీస్ మరికొద్ది రోజుల్లో అమెజాన్‌లో విడుదల కానుంది. సమంత, వరుణ్ ధావన్ ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన వరుణ్ ధావన్.. సమంతపై కొందరు నెగిటివ్‌గా మాట్లాడిన విషయాలను బయట పెట్టాడు. 'సమంత నటించిన 'ది ఫ్యామిలీ మ్యాన్' చూసి నేను బాగా ఎంజాయ్ చేశాను. సమంతతో నటించాలని ముందే నిర్ణయించుకున్నాను. 'సిటాడెల్' ఆఫర్ వచ్చినప్పుడు నేను చాలా సంతోషంగా ఉన్నాను. అయితే ఆ సమయంలో నాతో కొంత మంది సమంతపై నెగిటివ్ గా మాట్లాడారు. సమంతతో పని చేయవద్దు, ఆమెకు ఆటిట్యూడ్ ఎక్కువ. పైగా అనారోగ్య సమస్యలు ఉన్నాయి. షూటింగ్ కూడా టైమ్ కు పూర్తి చేయదు. మీ పెయిర్ కూడా కుదరదన్నారు. అయితే నేను సమంతతో కలిసి పనిచేస్తానని వారితో చెప్పాను' అని తెలిపాడు వరుణ్. అయితే సమంతతో నటించవద్దని చెప్పిన వారి పేర్లు బయట పెట్టలేదీ స్టార్ హీరో.'సిటాడల్' వెబ్ సిరీస్ షూటింగ్ ప్రారంభమై చాలా రోజులైంది. దాదాపు మూడేళ్ల క్రితమే ఈ సిరీస్ పట్టాలెక్కింది. అయితే మధ్యలో సమంత అనారోగ్యం పాలు కావడంతో షూటింగ్ పూర్తి కావడానికి మరింత సమయం పట్టింది. కాగా ఆంగ్ల నవల 'సిటాడెల్'ను రోజ్ సోదరులు ఆంగ్లంలో వెబ్ సిరీస్‌గా రూపొందించారు. ఇందులో ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలో నటించింది. అదే వెబ్ సిరీస్ ఇటాలియన్ భాషలో కూడా రిలీజ్ చేశారు. ఇప్పుడు అదే వెబ్ సిరీస్ హిందీలో కూడా విడుదల కానుంది. కథను యథాతథంగా ఉంచుతూ ఇండియన్ నేటివిటీకి తగ్గట్టుగా కొన్ని మార్పులు చేశారు దర్శకులు రాజ్ అండ్ డీకే. ఈ వెబ్ సిరీస్ నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో విడుదల కానుంది.





# కాబోయే భార్యతో సెల్ఫీ దిగిన నాగచైతన్య..

తెలుగు బ్యూటీ శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. సమంతతో విడిపోయిన అనంతరం శోభితాతో ప్రేమలో పడ్డాడు నాగా చైతన్య. రీసెంట్‌గా వీరి ఎంగేజ్‌మెంట్ కూడా జరిగింది. అయితే తాజాగా వీళ్లిద్దరు కలిసి ఒక సెల్ఫీ దిగారు. కొత్త లుక్‌లో ఇద్దరు మెరిసిపోయారు. ఇక ఈ ఫొటోకు "ఎవ్రిథింగ్ ఎవ్రీవేసినిమాల విషయానికి వస్తే.. లవ్ సితార అంటూ రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది శోభితా ధూళిపాళ్ల . ఈ చిత్రం ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతుంది. నాగ చైతన్య విషయానికి వస్తే.. ప్రస్తుతం చందూ మొండేటితో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తు

# 'స్త్రీ 2' లేటెస్ట్ న్యూస్ ఇదే!



ఇటీవల బాలీవుడ్‌లో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా కోట్లల్లో వసూళ్లు రాబట్టిన చిత్రం 'స్త్రీ 2'. శ్రద్ధా కపూర్, రాజ్ కుమార్ రావు జంటగా నటించారు. ఈ సినిమా విజయం శ్రద్ధాకపూర్ మాట్లాడారు. కథ వినగానే ఎంతో ఆశ్చర్యపోయానని చెప్పిన ఆమె వెంటనే ఓకే చేశానన్నారు. ఇంకా చెబుతూ 'స్త్రీ ' చూసినప్పుడు ఇలాంటి సినిమా ఇప్పటి వరకు చూడలేదే అనిపించింది. దాని సీక్వెల్ కోసం నన్ను సంప్రదించగానే ఆశ్చర్యపోయా. చాలా మంచి వినోదాత్మక చిత్రం. మొదటి భాగానికి మించిన ఆదరణ ' స్త్రీ 2' సినిమాకు లభించింది. దీన్ని ఇంత గొప్పగా తెరకెక్కించినందుకు దర్శక నిర్మాతలను అభినందించాలి. ఈ విజయం మా టీమ్ అందరికీ సొంతం. మంచి స్క్రిప్ట్ కు వస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని మరోసారి రుజువైంది. మూడో పార్ట్‌లో దీనికి మించిన ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. ప్రస్తుతం ఆ పనులు కూడా ప్రారంభమయ్యాయి. అందులో చాలా డెవలప్‌మెంట్స్ చేశారు" అని అన్నారు. 2018లో శ్రద్ధాకపూర్, రాజ్‌కుమార్ రావు కాంబినేషన్‌లో వచ్చిన ' స్త్రీ 'కి సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందింది. హారర్ కామెడీగా ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న బాక్సాఫీసు ముందుకొచ్చింది. చందేరీ గ్రామంలో 'స్త్రీ' సమస్య తొలగిందని అందరూ ఊపిరి పీల్చుకునేలోగా 'సర్కట'తో కొత్త సమస్య మొదలవుతుంది. గ్రామంలో మోడ్రన్‌గా ఉండే అమ్మాయిలను ఇబ్బందులు పెడుతుంటాడు సర్కట. ఈ సమస్యను విక్కీ (రాజ్ కుమార్ రావ్), రుద్ర (పంకజ్ త్రిపాఠి), జన (అభిషేక్ బెనర్జీ), బిట్టు (అపర్ శక్తి )తో పాటు శ్రద్ధా కపూర్ ఎలా ఎదుర్కొంటారు? అన్న కథాంశంతో తెరకెక్కిన ' స్త్రీ 2' అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే!




# జై హనుమాన్ కాస్టింగ్ పై క్లారిటీ..

## కాంతారా హీరో ఫైనల్.!

సినిమా అప్‌డేట్స్ లేకపోయినా.. సోషల్ మీడియాలో మాత్రం ప్రశాంత్ వర్మ పేరు ట్రెండ్ అవుతూనే ఉంది. వరుసగా మెగా ప్రాజెక్ట్స్‌ను లైన్‌లో పెట్టిన ఈ యంగ్ డైరెక్టర్.దర్శకుడిగా, రచయితగా నిర్మతగానూ బిజీగా ఉన్నారు. దీంతో ఆ సినిమా న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.హనుమాన్ సినిమాతో సూపర్ హీరో యూనివర్స్‌ను స్టార్ట్ చేసిన ప్రశాంత్ వర్మ, ఆ సిరీస్‌లో మరిన్ని సినిమాలు ప్లాన్ చేస్తున్నారు.ఇప్పటికే ఈ యూనివర్స్‌లో రెండు ప్రాజెక్ట్స్ ఎనౌన్స్ అయ్యాయి. ఆ సినిమాలను ప్రశాంత్ వర్మ స్వయంగా డైరెక్ట్ చేస్తున్నారు. రీసెంట్‌గా పీవీసీయులో మరో మూవీని ప్రకటించారు.తాను డైరెక్ట్ చేయకపోయినా.. నిర్మాతగా కథను అందిస్తూ మహాకాళీ పేరుతో సూపర్ విమెన్ కథను తెర మీదకు తీసుకువస్తున్నారు.తాజాగా జై హనుమాన్‌కు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ ఫిలిం సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి, హనుమంతుడి పాత్రలో నటించటం ఆల్మోస్ట్ కన్ఫార్మ్ అయ్యిందిఅయితే కాస్టింగ్ సెట్ అయినా సినిమా పట్టాలెక్కడానికి మాత్రం ఇంకాస్త టైమ్ పడుతుంది. ప్రస్తుతం తన కాన్సన్‌ట్రేషన్ అంతా మోక్షజ్ఞ డెబ్యూ మూవీ మీదే ఉంది. త్వరలో ఈ సినిమా పట్టాలెక్కనుంది.ముందు మోక్షు మూవీ కంప్లీట్ చేసిన తరువాతే నెక్ట్స్ మూవీని లైన్‌లో పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు ప్రశాంత్, ఈ లోగా తాను నిర్మాతగా ఇతర దర్శకులతో మూవీస్ చేసేందుకు రెడీ అవుతున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**